**PRE UPPER PRIMARY SCHOLARSHIP EXAMINATION (Std. 5th), FEBRUARY 2017**

**Seat No.** | | | | | | | | | | |

# 0701

**Set C**

## Medium : Telugu

**Paper No. I** — **First Language and Mathematics** — **Time : 11.00 to 12.30**

**Pages : 32** — **Total Marks : 150**

ప్రశ్న పత్రిక సాధించుటకు ముందు కింది సూచనలను శ్రద్ధగా చదవండి.

(1) ఈ ప్రశ్న పత్రికలో రెండు విభాగములు కలవు. వాటిలో విభాగం-**I** లో భాష (తెలుగు) విషయం కొరకు **25** ప్రశ్నలు ఉండి విభాగం-**II** లో గణితం విషయం కొరకు **50** ప్రశ్నలు ఉన్నవి. అన్ని **75** ప్రశ్నలు సాధించుట అనివార్యము.

(2) ప్రతి ప్రశ్న కొరకు **2** మార్కులు కలవు.

(3) ప్రశ్న పత్రిక సాధించుట కొరకు మొత్తం **90** నిముషాల సమయం ఇవ్వబడును.

(4) జవాబును గుర్తించుటకొరకు స్వతంత్ర ఉత్తర పత్రిక ఇవ్వబడినది. ప్రతి ప్రశ్న క్రమసంఖ్య ముందు నాలుగు పర్యాయముల కొరకు క్రమసంఖ్య గల వృత్తములు ఇవ్వబడినవి. అందులో సరియైన జవాబు యొక్క పర్యాయ క్రమసంఖ్య గల వృత్తాన్ని కింది ఉదాహరణలో చూపించిన విధంగా రంగరించండి.

ఉదా: ప్రశ్న క్ర. **6** యొక్క జవాబు పర్యాయ క్రమ సంఖ్య **2** అయితే దానిని క్రింది విధంగా గుర్తించండి.

ప్రశ్న నం. **6** 

(5) క్రింది విధంగా గుర్తించిన జవాబులు పరిగణింపబడవు. ఇలా జవాబు వ్రాసినట్లయితే 'సున్న' మార్కులు ఇవ్వబడును.



(6) జవాబులు గుర్తించునపుడు నలుపు లేదా నీలి రంగు బాల్ పెన్నును మాత్రమే ఉపయోగించవలెను. పెన్సిల్‌తో గుర్తించినవి పరిగణలోనికి తీసుకోబడవు.

(7) ఒకసారి గుర్తించిన జవాబులు తిరిగి మార్చుటకు వీలుపడదు.

(8) ఒకటి కంటె ఎక్కువ వృత్తాలను గుర్తించిన జవాబులు కొట్టివేసి ఇచ్చిన జవాబులు పరిగణించబడవు.

(9) ప్రశ్న పత్రంలో ప్రతి పేజిలో క్రింది భాగంలో మరియు చివరి పేజీలో చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం కలదు. అందులోనే చిత్తుపని చేయవలెను.

(10) పరీక్షకు నిర్ణీత సమయము ఉన్నందున ఏదేని ప్రశ్నకు జవాబు తెలియకున్న అది వదలి దాని ముందున్న ప్రశ్నలను సాధించండి. చివరకు సమయం ఉన్నచో విడిచిన ప్రశ్నలను సాధించుటకు ప్రయత్నించండి.

(11) ఏదేని ప్రశ్నలో తప్పు కనిపించినట్లయితే దాని గురించి పర్యవేక్షకుడు లేదా పరీక్ష కేంద్ర సంచాలకుని వద్దకు వెళ్ళి విచారించ కూడదు.

(12) ప్రశ్నలోని లోపం/తప్పు/అభ్యంతరాల గురించి ఫిర్యాదులకు సంబంధించిన లిఖిత పూర్వక వినతి పత్రం పాఠశాల లేక తల్లిదండ్రులు గటశిక్షణాధికారి లేక శిక్షణాధికారి వీరి వద్దకు పంపకుండా నేరుగా పరీక్షా పరిషద్ వద్దకు గౌ. కమీషనర్, రాజ్య పరీక్షా పరిషద్ వారి పేరుతో సమక్షంగా/తపాల/ఈమేల్ ద్వారా పంపవలెను.

(13) లోపం/తప్పు/అభ్యంతరాల గురించి లిఖిత పూర్వక వినతి పత్రం పంపవలసిన గడువు పరీక్ష పరిషద్ యొక్క సంకేత స్థలానికి (website) తాత్కాలిక ఉత్తర (జవాబు) సూచిక విడుదల చేసిన పదిరోజుల వరకు ఉంటుంది. గడువు తేదివరకు అందిన లిఖిత పూర్వక ఫిర్యాదులు పరిశీలించబడును.

(14) ముద్రణ దోషాలు లేక ఇతర కారణాల వలన ప్రశ్న తప్పుగా ఉన్నట్లు తెలిస్తే నిపుణుల సమితి అభిప్రాయం ప్రకారం అవి రద్దు చేయబడును.

## విభాగము-I

**ప్రథమ భాష**

ప్ర. **1** నుండి **2.** సూచన :

**కింది సంభాషణను చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించి దాని క్రమసంఖ్య ఎదురుగా వున్న వృత్తాన్ని రంగరించండి.**

రాజు, సీత బాబాయితో కలసి పక్క ఊరిలోని పాఠశాలకు ఎద్దుల బండిలో బయలుదేరారు.

రైలు పట్టాలకు కొంచెం దూరంగా బండి ఆగింది.

రాజు : బాబాయ్! ఎందుకు ఎద్దుల బండి ఆపారు?

బాబాయి : రైలు బండి ఇటుగా రాబోతుంది కదా అందుకని ఆపాను.

సీత : అవునురా! తమ్ముడూ! చూడు పట్టాలకు అటు ఇటు రిక్షాలు, సైకిల్లు, లారీలు, గుర్రపు బండ్లు, ఎన్ని వాహనాలు ఆగాయో! చూడు.

బాబాయ్ : అందుకే ఆగండి - చూడండి-దాటండి అని అక్కడ బోర్డు పెట్టారు చూడండి.

**1.** పై సంభాషణ ఎక్కడ జరిగింది?

(1) ఇంట్లో

(2) రైల్వే పట్టాలకు దూరంగా

(3) బస్ స్టేషన్

(4) పోలీసు స్టేషన్

2. పై సంభాషణలో ఎందరు పాల్గొన్నారు?

(1) ఇద్దరు (2) ముగ్గురు

(3) నలుగురు (4) ఎనిమిది మంది

3. కంప్యూటర్‌కు సంబంధములేని పదము కింది వాటిలో ఏది?

(1) రేడియో (2) ఇంటర్‌నెట్

(3) మానిటర్ (4) కీబోర్డ్

4. కింది వాక్యాన్ని సరియైన పదంతో పూర్తి చేయండి.

మనకు ప్రాణవాయువు నిచ్చి రక్షించేవి ....................

(1) చెట్లు (2) నీరు

(3) పండ్లు (4) పక్షులు

5. కింది వాక్యము నాలుగు భాగాలలో విభజించబడినది. వాటిలో సరికాని భాగాన్ని గుర్తించి వాక్యాన్ని పూర్తిచేయండి.

సీత/రాముడు/పాటలు/పాడింది.

(1) సీత (2) పాటలు

(3) రాముడు (4) పాడింది

6. 'చెలిమి' పదానికి సరియైన అర్థమును గుర్తించండి.

(1) శత్రువు (2) చిలిపి

(3) చెడు (4) స్నేహాము

7. కింది వ్యతిరేక జతలలో సరికాని జతను గుర్తించండి :

(1) ప్రశ్న × జవాబు (2) పెద్ద × చిన్న

(3) శుభ్రము × పరిశుభ్రము (4) ఉదయం × సాయంత్రం

8. కింది పదసమూహంలో సరిపడని భిన్న పదం గుర్తించండి.

(1) ఏనుగు (2) వారము

(3) నెల (4) సంవత్సరము

9. కింది పర్యాయాలలో సరియైన జంట పదమును గుర్తించండి.

(1) ఆవు ఇల్లు (2) కాకి కోడి

(3) చెట్టు వృక్షం (4) అన్నదమ్ముళ్ళు

10. 'తండ్రి' పదానికి సరికాని పర్యాయ పదాన్ని గుర్తించండి.

(1) నాన్న (2) జనకుడు

(3) కుమారుడు (4) పిత

**11.** 'బు లం బ ద్ధి' అక్షరాలను కలిపి అర్థవంతమైన పదం తయారుచేయండి.

(1) లంబద్ధిబు (2) బులంబద్ధి

(3) బద్ధిలంబు (4) బుద్ధిబలం

**12.** 'తల్లి! భారతి! వందనం' అనే గేయాన్ని ఎవరు రచించారు?

(1) శ్రీ రెడ్డి రాఘవయ్య (2) శ్రీ డా. దాశరథి

(3) శ్రీ స. న. రావు (4) కీ. శే. గిడుగు రాజేశ్వరరావు

**13.** మన జాతీయ గీతము ఏది?

(1) వందేమాతరం

(2) ఏ దేశ మేగినా ఎందు కాలిడినా

(3) జనగణమన

(4) దేశమును ప్రేమించుమన్నా

ప్ర. **14** నుండి **16.** సూచన :

కింది పరిచ్ఛేదాన్ని శ్రద్ధగా చదవండి. కింద ఇచ్చిన ప్రశ్నకు సమాధానములు నాలుగు పర్యాయములు ఇవ్వబడినవి. సరియైన సమాధానమును ఎన్నుకొని దాని వృత్తాన్ని నల్లగా గీయండి.

'ఆరోగ్యమే మహాభాగ్యము' అన్నారు పెద్దలు. అంటే ఏ జబ్బులేకుండా జీవించడమే గొప్ప సంపద. ఈ ఆటల వలన ఆరోగ్యం లభిస్తుంది. మానవులకు ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో, ఆటలు కూడా అంతే ముఖ్యం. ఈ ఆటలలో అనేక రకాలు ఉన్నాయి. ఇంటిలో లేదా పాఠశాల లోపల ఆడే ఆటలు (ఇండోర్ గేమ్స్) క్యారమ్ బోర్డ్, చదరంగం (చెస్) మొదలగునవి.

బహిరంగంగా ఇంటి బయట ఆవరణలో లేదా పాఠశాల మైదానంలో ఆడే ఆటలు (ఔట్ డోర్ గేమ్స్) చెడు-గుడు, ఖో-ఖో, కుంటే ఆట, తొక్కుడుబిళ్ళ, బిళ్ళంగోడు మొదలగునవి. వివిధ రాష్ట్రాల మధ్య, వివిధ దేశాల మధ్య జరిగే క్రీడా పోటీలను అంతర్రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడలు అంటారు.

అంతర్జాతీయ క్రీడలకు మొట్టమొదటి సారిగా తగిన ప్రాధాన్యత నిచ్చినవారు గ్రీసు దేశస్థులు. పలురకాల ఆటలను కూడా రూపొందించి పెద్ద ఎత్తున పోటీలను కూడా వారు నిర్వహించారు. ఈ పోటీలు క్రీ.పూ. 776 సంవత్సరంలో గ్రీకు దేశంలోని ఒలంపియాలో ప్రారంభించబడ్డాయి. కనుకనే ఈ పోటీలకు ఒలింపిక్ క్రీడోత్సవాలు అనే పేరు వచ్చింది. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పేరు పొందినవి హాకీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ మొదలగునవి.

**14.** ఇంటిలో లేదా పాఠశాల లోపల ఆడే ఆట (ఇండోర్ గేమ్) కింది వాటిలో ఏది?

(1) క్రికెట్ (2) ఖో-ఖో

(3) ఫుట్‌బాల్ (4) క్యారమ్ బోర్డ్

**15.** ఒలింపిక్ క్రీడోత్సవాలు ఏ సంవత్సరంలో ప్రారంభిచబడ్డాయి?

(1) క్రీ.పూ **776** (2) క్రీ.పూ. **775**

(3) క్రీ.పూ **778** (4) క్రీ.పూ **777**

**16.** అంతర్జాతీయ క్రీడలకు ప్రాధాన్యత నిచ్చినవారు ఎవరు?

(1) ఇంగ్లాండు దేశస్థులు (2) గ్రీసు దేశస్థులు

(3) అమెరిక దేశస్థులు (4) జపాను దేశస్థులు

ప్ర. **17** నుండి **19** సూచన :

**కింది గేయాన్ని జాగ్రత్తగా చదివి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించి పర్యాయము క్రమ సంఖ్య యొక్క వృత్తాన్ని రంగరించండి :**

వానవచ్చి వెలిసింది

ఇంద్రధనుస్సు విరిసింది

వంతెన వలె గగనంలో

రంగులతో మెరిసింది.

నింగిలోన దాక్కున్నది

తొంగితొంగి చూస్తున్నది

వానవచ్చి వెలిసినపుడే

బయటకొచ్చి నిలుచున్నది.

నారింజ, పసుపు

నీలి, ఎరుపు, ఆకుపచ్చ

వంగ, ఊదా రంగులతో

నిలచె దివిని జనం మెచ్చ

రంగులు ఏడవి ఉన్నాయి

నింగికి అందం తెచ్చాయి

అమ్మకు నాన్నకు చెల్లెలికి

అందరికీ అవి నచ్చాయి.

**17.** ఇంద్రధనుస్సులో ఎన్ని రంగులు ఉన్నాయి?

(1) ఏడు

(2) ఐదు

(3) నాలుగు

(4) ఎనిమిది

**18.** 'గగనం' పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి.

(1) నేల (2) వాన

(3) ఆకాశము (4) నక్షత్రాలు

**19.** ఇంద్రధనుస్సులో లేని రంగు కింది వాటిలో ఏది?

(1) ఎరుపు (2) ఆకుపచ్చ

(3) పసుపు (4) తెలుపు

**20.** సుబ్బయ్య కుటుంబం అతని వద్దకు వైద్యానికి వెళ్లేవారు.

పై వాక్యములో గీత గీచిన పదం ఏ భాషా భాగానికి చెందినది?

(1) విశేషణము (2) నామవాచకము

(3) సర్వనామము (4) క్రియ

**21.** కింది వాక్యాలలో సామాన్య వాక్యమును గుర్తించండి.

(1) గాలి, వెలుతురు వచ్చేలా ఇంటికి పెద్ద కిటికీలు పెట్టించాడు

(2) శివయ్య పరిసరాలు శుభ్రం చేయించాడు మరియు నీరు నిల్వ ఉంచకుండా కాలువలు త్రవ్వించాడు

(3) చీమకున్న శక్తి మిన్న, పట్టి కుట్టి పెట్టగలదు

(4) దీప పూలను కోసెను

**22.** కింది పదాలలో బహువచన పదం ఏది?

(1) పత్రిక (2) వార్తలు

(3) కన్ను (4) రాయి

**23.** కింద ఇచ్చిన వాక్యము ఏ కాలమునకు చెందినది?

'నేను ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని వస్తాను'

(1) భవిష్యత్కాలము (2) వర్తమాన కాలము

(3) భూతకాలము (4) తద్ధర్మకాలము

**24.** అవ్వా! బువ్వ తింటావా?

పై వాక్యంలో ఎన్ని విరామ చిహ్నాలు ఉన్నాయి?

(1) మూడు (2) రెండు

(3) నాలుగు (4) ఆరు

**25.** కింది వాక్యంలో గీత గీచిన పదము ఏ వాచకానికి చెందినది?

<u>రమేశ్</u> శ్రీకాకుళం జిల్లాలోని పొందూరుకు చెందినవాడు.

(1) అమహద్వాచకము (2) మహతీ వాచకము

(3) మహద్వాచకము (4) వీటిలో ఏది కాదు

## విభాగము-II

### గణిత

**26.** 855 మీ. పొడవు మరియు 205 మీ. వెడల్పు కొలతలు గల ఒక దీర్ఘచతురస్రాకార భూభాగంను చదరపు మీటర్‌కు 400 రూ.ల ధరకు అమ్మినచో ఆ భూభాగం యొక్క విలువ ఎంత?

(1) 17,62,750 రూ.లు (2) 7,01,10,000 రూ.లు

(3) 7,05,110 రూ.లు (4) 7,05,10,000 రూ.లు

**27.** ధనేష్ వద్ద 50 రూ., 20 రూ., 10 రూ. మరియు 5 రూ.ల నోట్లు సమానముగా గలవు. ఆ మొత్తం నగదు 1,020 రూ. అయినచో ధనేష్ వద్ద గల 50 రూ.ల నోట్లు ఎన్ని?

(1) 50 (2) 12

(3) 68 (4) 34

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**28.** కింది వాటిలో ఏది అసత్యమైనది?

(1) దీర్ఘచతురస్రం యొక్క అన్ని కోణములు సమానముగా ఉండును.

(2) దీర్ఘచతురస్రం యొక్క భుజాలు సమానముగా ఉండును.

(3) చతురస్రంలో ప్రక్క భుజాలు పరస్పరం లంబంగా ఉండును.

(4) చతురస్రంలో అన్ని కోణములు లంబకోణములుగా ఉండును.

**29.** స్వర సంవత్సరానికి 7 శాతం రేటు చొప్పున 20,000 రూ.లను 5 సంవత్సరాల కొరకు బ్యాంకులో వేసెను. అయిన అమెకు ఎంత వడ్డీ లభించును?

(1) 5,000 రూ. (2) 700 రూ.

(3) 7,000 రూ. (4) 500 రూ.

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**30.** నాగపూర్ నుండి వర్థా మరియు వర్థా నుండి నాగపూర్‌కు ఆగకుండా బస్సు దినమంతా 4 చక్కర్లు పూర్తిచేసెను. ప్రతిసారి బస్సులో 42 మంది ప్రయాణికులు ఉండిరి. బస్సు టికెట్టు ధర ప్రతి మనిషికి 85 రూ.లు అయినచో దినమంతా బస్సు యొక్క మొత్తం ఆదాయం ఎంత?

(1) 1,360 రూ.లు　　(2) 27,200 రూ.లు

(3) 28,560 రూ.లు　　(4) 28,660 రూ.లు

**31.** పదిహేను కోట్ల పదిహేను వందల పదిహేను ఈ సంఖ్యను అంకెలలో రాయండి :

(1) 1,50,01,515　　(2) 15,00,00,515

(3) 15,01,50,015　　(4) 15,00,01,515

**32.** 42 పదుల నుండి 10 యూనిట్లను తీసివేసి అందులో ఎన్ని పదులను కలిపితే 5 వందలు వచ్చును?

(1) 90　　(2) 9

(3) 180　　(4) 18

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**33.** 5 గంటల 35 నిముషములు = ఎన్ని నిముషములు?

(1) 535 (2) 95

(3) 300 (4) 335

**34.** కింది వాటిలో అయోగ్యమైనది ఏది?

(1) వృత్త వ్యాసము వ్యాసార్థంనకు రెండు రెట్లు ఉండును.

(2) వృత్త వ్యాసము వృత్తము యొక్క అతి పెద్ద జ్యా అగును.

(3) వృత్త వ్యాసార్థం వ్యాసములో సగం ఉండును.

(4) ఒక వృత్తములో కేవలం ఒకే ఒక వ్యాసమును గీయ వచ్చును.

**35.** 85164 లో ఏ సంఖ్యను కలిపినచో 6 అంకెల మిక్కిలి చిన్న సంఖ్య తయారగును?

(1) 14835 (2) 14836

(3) 14736 (4) 14735

---



**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**



**36.** $7.7 + 0.7 + 00.70 + 0.07 + 0.77 + 0.00007 =$ ఎంత?

(1) 9.94007 (2) 99.4007

(3) 9.24707 (4) 9.2407

**37.** సరియైనది కాని పర్యాయము ఏది?

(1)  $= \frac{1}{4}$ (2)  $= \frac{1}{4}$

(3)  $= \frac{1}{4}$ (4)  $= \frac{1}{4}$

**38.** ప్రదీప్ వద్ద గల 100 రూ.ల నోట్ల సంఖ్యలో నాల్గవ వంతు 500 రూ.ల నోట్లు. సగం 50 రూ. నోట్లు మరియు రెండు రెట్లు 1 రూ.ల నోట్లు గలవు. ఆ నోట్ల మొత్తం 10,080 రూ.లు అయినచో ప్రదీప్ వద్దగల 100 రూ.ల నోట్లు ఎన్ని?

(1) 20 (2) 30

(3) 40 (4) 50

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**39.** 1 నుండి 100 సంఖ్యల మధ్యలో గల మిక్కిలి పెద్ద ప్రధాన సంఖ్య మరియు మిక్కిలి చిన్న బేసి ప్రధాన సంఖ్యల లబ్దము ఎంత?

(1) 194 (2) 291

(3) 198 (4) 293

**40.** $\frac{4}{7}, \frac{7}{4}, \frac{2}{28}, \frac{5}{14}$ వీటిలో మిక్కిలి చిన్న భిన్నము ఏది?

(1) $\frac{4}{7}$ (2) $\frac{7}{4}$

(3) $\frac{2}{28}$ (4) $\frac{5}{14}$

**41.** $\frac{29}{8}$ ఈ భిన్నము కింది వాటిలో ఏ భిన్నమునకు సమానమైనది కాదు?

(1) $3\frac{5}{8}$ (2) $\frac{58}{16}$

(3) $3\frac{6}{8}$ (4) $\frac{290}{80}$

---


**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**42.** గౌరి పదునాలుగు వేల ఐదువందలకు తీసుకొన్న టి.వి. యొక్క మరమ్మత్తుకు మూడున్నర వందల రూ.లు ఖర్చుచేసెను. ఆ టి.వి.ని పదహారు వేల రూ.లకు అమ్మినచో ఈ వ్యవహార మందు ఆమెకు లాభమా లేక నష్టమా? ఎంత?

(1) 1,050 రూ.లు లాభం (2) 1,050 రూ.లు నష్టం

(3) 1,150 రూ.లు లాభం (4) 1,150 రూ.లు నష్టం

**43.**




పై వృత్తములోని ప్రతి రెండు బిందువులను కలిపినచో వచ్చే అత్యధిక రేఖాఖండములు ఎన్ని గీయవచ్చును?

(1) 6 (2) 8

(3) 10 (4) 12

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**44.** 1 గ్రోస్ కాగితముల నుండి 5 దస్తాల కాగితములు ముద్రణ కొరకు ఉపయోగించినచో ఇంకా ఎన్ని కాగితములు మిగులును?

(1) 60 (2) 20

(3) 12 (4) 24

**45.** సాయ్‌లీ మారాథాన్‌లో 4 కి.మీ. దూరంను 10 నిముషాల్లో పూర్తిచేసెను. అయిన ఒక నిముషంలో ఎంత దూరం పోయెను?

(1) $\frac{4}{10}$ మీ. (2) 800 మీ.

(3) 400 మీ. (4) 40 మీ.

**46.** దీర్ఘ ఘనం యొక్క తలములు మరియు అంచుల మొత్తం, ఆ ఘనం యొక్క అంచులు మరియు శీర్షబిందువుల మొత్తం కంటే ఎంత తక్కువ లేక ఎంత ఎక్కువ?

(1) 2 తక్కువ (2) 2 ఎక్కువ

(3) 6 తక్కువ (4) 6 ఎక్కువ

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**47.** 6 * 54 * ఈ సంఖ్య 9 చే నిశ్శేషముగా భాగింపబడినచో * స్థానంలో ఏ అంకె ఉండును?

(1) 6 (2) 7

(3) 8 (4) 9

**48.** షబ్నమ్ తన వద్దగల చాక్లెట్ల నుండి 15% చాక్లెట్లు జోసెఫ్‌కు ఇచ్చెను. ఒకవేళ ఆమె జోసెఫ్‌కు 30 చాక్లెట్లు ఇచ్చినచో షబ్నమ్ వద్ద మొత్తం ఎన్ని చాక్లెట్లు ఉండెను?

(1) 90 (2) 150

(3) 60 (4) 200

**49.** రాహుల్ 15,000 రూ.లు 3 సంవత్సరాల కొరకు కొంత వడ్డీ రేటుకు వాడుకోవడానికి సంతోష్‌కు ఇచ్చెను. సంతోష్ అతనికి 4,500 రూ.లు వడ్డీ ఇచ్చినచో వడ్డీ రేటు సంవత్సరానికి ఎంత శాతం?

(1) 10 (2) 15

(3) 9 (4) 8

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**50.** 24 యొక్క అన్ని భాజకముల మొత్తం ఎంత?

(1) 59 (2) 36

(3) 60 (4) 66

**51.** మిక్కిలి పెద్ద ఐదంకెల సంఖ్య మరియు మిక్కిలి పెద్ద రెండంకెల సంఖ్యల మొత్తం, మిక్కిలి చిన్న మూడంకెల సంఖ్య కంటె ఎంత పెద్దది?

(1) 1,00,098 (2) 99,998

(3) 99,999 (4) 1,00,198

**52.** మాధవ్ జన్మం గురువారం తేది 15 జూన్ 2011 రోజు జరిగింది. అయిన అతని ఐదవ జన్మదినం ఏ వారంలో ఉండును?

(1) మంగళవారం (2) గురువారం

(3) శనివారం (4) సోమవారం

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**53.** $\frac{6}{10}$ భిన్నములో $\frac{6}{10}$ ని ఎన్నిసార్లు కలిపితే మొత్తం 3 వచ్చును?

(1) 5 (2) 3

(3) 4 (4) 2

**54.** 40,56,784 ఈ సంఖ్యలోని 4 యొక్క స్థాన విలువల మొత్తం 5 యొక్క స్థాన విలువకంటే ఎంత ఎక్కువ?

(1) 40,00,004 (2) 39,50,004

(3) 39,50,000 (4) 40,50,004

**55.** 6363 ÷ 9 ఈ ఉదాహరణలో భాజకం 2 తగ్గించినచో భాగఫలం ఎంత పెరుగును?

(1) 1 (2) 10

(3) 100 (4) 202

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**56.** 5, 6, 7, 8, 9 ఈ అంకెలతో ఒకే ఒకసారి మిక్కిలి పెద్ద 5 అంకెల సంఖ్యను తయారుచేయుము. ఆ సంఖ్య 8 చే నిశ్శేషంగా భాగింపబడవలెను.

(1) 79856 (2) 97658

(3) 97586 (4) 97856

**57.** 24 గంటల గడియారం ప్రకారం క్రికెట్ మ్యాచ్ 10 గంటలకు ప్రారంభమయ్యెను మరియు 16 : 45 గంటలకు సమాప్తమయ్యెను. ఆ సమయంలో 12 గంటల గడియారంలో ఎంత సమయం ఉండును?

(1) 5 : 45 (2) 4 : 45

(3) 15 : 45 (4) 2 : 45

**58.** 50 యొక్క 50 శాతం ఎంత?

(1) 50 (2) 100

(3) 25 (4) 75

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

సూచన :— ప్రశ్న **59, 60** ల కొరకు :

క్రింది పట్టికలోని వివరాల ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయుము :

| పాఠశాలకు రావడానికి సాధనాలు | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| కాలినడకతో వచ్చేవారు | △△△ |
| సైకిల్‌తో వచ్చేవారు | △△△△ |
| రిక్షాతో వచ్చేవారు | △△△△△△ |
| తల్లిదండ్రులతో వచ్చేవారు | △△ |

ప్రమాణం: 1 చిత్రం = 50 విద్యార్థులు

**59.** పట్టికలో మొత్తం ఎంత మంది విద్యార్థుల వివరాలు ఇవ్వబడినవి?

(1) 75 (2) 50

(3) 500 (4) 750

**60.** రిక్షాతో వచ్చే విద్యార్థులు, సైకిల్‌తో వచ్చే విద్యార్థుల కంటె ఎంత ఎక్కువ?

(1) 300 (2) 200

(3) 100 (4) 50

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**61.** రోమన్ సంఖ్యా చిహ్నముల ప్రకారం M – D ÷ L = ?

(1) 10 (2) 90

(3) 8 (4) 990

**62.** అరవై ఐదు వేలకు కొన్న వాహనం యాభైనాలుగు వేలకు అమ్మినచో ఎన్ని రు.ల నష్టం జరిగెను?

(1) రూ. 10,500 (2) రూ. 11,500

(3) రూ. 1,500 (4) రూ. 11,000

**63.** 970 రూపాయలలో 50 రూ.ల నోట్లు అత్యధికంగా ఎన్ని ఉండును?


(1) 17 (2) 18


(3) 19 (4) 20


---


**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**64.** కింది వాటిలో ఏ ఆకృతి పెంటోమినో కాదు?

(1) 

(2) 

(3) 

(4) 

**65.** 8 అక్టోబరు 2016 లో రెండవ శనివారం ప్రభుత్వ సెలవు ఉండెను. అయినచో నాల్గవ శనివారం రోజు ఏ తేది ఉండును?

(1) 22 అక్టోబరు (2) 24 అక్టోబరు

(3) 23 అక్టోబరు (4) 20 అక్టోబరు

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**66.** 13 సెం.మీ. పొడవు మరియు 5 సెం.మీ. వెడల్పు గల రెండు దీర్ఘ చతురస్రాలను పరస్పరం వెడల్పుల వద్ద కలిపినచో ఏర్పడే ఆకృతి యొక్క చుట్టుకొలత ఎంత?

(1) 67 సెం.మీ.
(2) 130 సెం.మీ.
(3) 72 సెం.మీ.
(4) 62 సెం.మీ.

**67.** $\left(\frac{15}{7}+\frac{6}{7}-\frac{2}{7}\right)-\frac{4}{7}=?$

(1) $\frac{19}{7}$
(2) $\frac{19}{21}$
(3) $\frac{15}{7}$
(4) $\frac{23}{7}$

**68.** $b \times \frac{1}{8} = 8$ అయినచో $b$ = ఎంత?

(1) 1
(2) 16
(3) 64
(4) 72

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

69. రావ్ సాహెబ్ యొక్క తోటలో వివిధ రకాలైన 2100 చెట్లు గలవు. వాటిలో 25% చెట్లు మామిడి, 20% చెట్లు కొబ్బరి, 40% పనస చెట్లు మరియు మిగిలినవి వక్క చెట్లు గలవు. అయినచో మొత్తం వక్క చెట్లు ఎన్ని?

(1) 105 (2) 525

(3) 315 (4) 415

70. 42,000 మిల్లీమీటర్ల పొడవుగల తీగను 6 చోట్ల సమాన దూరంలో కత్తిరించగా ఒక్కొక్క తీగముక్క పొడవు ఎంత ఉండును?

(1) 7 మీ. (2) 6 మీ

(3) 600 మిల్లీమీటర్లు (4) 700 మిల్లీమీటర్లు

71. కింది వాటిలో మిక్కిలి పెద్ద సంఖ్య ఏది?

0.06, 0.6, 6.0, 0.006

(1) 0.06 (2) 0.6

(3) 6.0 (4) 0.006

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

**72.**

$$
\begin{array}{r}
\square\ \square\ \square \\
-\ \bigcirc\ \bigcirc\ \bigcirc \\
\hline
\triangle\ \triangle\ \triangle
\end{array}
$$

$\square$, $\bigcirc$, $\triangle$ యొక్క స్థానంలో క్రమముగా ఏ అంకెలు వచ్చును?

(1) 7, 3, 5 (2) 9, 4, 5

(3) 9, 7, 3 (4) 2, 1, 0

**73.** 4,97,998, 4,98,989, 4,97,889, 4,97,999 ఈ సంఖ్యలను అవరోహణ క్రమములో వ్రాసినపుడు వచ్చే మొదటి మరియు మూడవ సంఖ్యల మొత్తం ఎంత?

(1) 996987 (2) 996988

(3) 996878 (4) 996888

**74.** రోహిత్ మూడున్నర రూపాయలకు ఒక పెన్సిల్ చొప్పున 3 డజన్ల పెన్సిల్లు కొనెను. ఆ మొత్తం పెన్సిల్లను 150 రూ.లకు అమ్మినచో ఈ వ్యవహారంలో అతనికి లాభమా లేక నష్టమా? ఎంత?

(1) 120 రూ.లు లాభం (2) 24 రూ.లు లాభం

(3) 24 రూ.లు నష్టం (4) 42 రూ.లు నష్టం

**75.** సుశాంత్ 35 రూపాయల 5 పైసలను 35.5 రూ.లు అని వ్రాసెను. అయినచో ఈ రెండు నగదులలో ఎంత తేడా ఉండును?

(1) 45 పైసలు (2) 55 పైసలు

(3) 50 పైసలు (4) ఏమి తేడా ఉండదు

---

**చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం**

చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం

చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం